ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 1 ఆగస్టు 2025

# సికింద్రాబాద్ సర్కిల్ లో అక్రమ నిర్మాణాల జోరు..

**అక్రమ నిర్మాణాలపై ఏసిపి మౌనమేలా..**
**టౌన్ ప్లానింగ్ ఏసీపి నిర్లక్ష్యంతో పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు..**
**అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహకరిస్తున్న చైన్ మెన్ లు..**

**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**

సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. పేదోళ్లు గూడు కట్టుకుంటే అందరికన్నూపడుతుంది. అధికారులు మొదలు స్థానిక నాయకులదాకా అనుమతులున్నాయా.? ఎక్కడినుంచి కడుతున్నారంటూ ఆరా తీస్తుంటారు.కానీ సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో మాత్రం సర్కారు ఖజానాకు గండికొడుతూ జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులు మిన్నకుండిపోతున్నారు. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ డిప్యూటీ కమిషనర్,టౌన్ ప్లానింగ్ ఏసీపి యంత్రాంగం ఏం చేస్తోందంటూ



స్థానికుల నుండిప్రశ్నలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీ ఇలాంటి అనుమాతరం లేకుండా కొన్ని అనుమతులకు విరుద్ధంగా అన్ని అక్రమ నిర్మాణాలు చేపడుతుండటం గమనార్హం.మెట్టుగూడ డివిజన్ పరిధిలోని కేశవ నగర్ కాలనీ పక్కింటి నెంబర్ 12%-7-112/86 %కొన్ని నిర్మాణాలు డివిజన్ పరిధిలోని ఎలాంటి ఇంటి అనుమతులు తీసుకోకుండా భారీ భవనం నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక చైన్ మెన్ లు అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటూ సెటిల్మెంట్లు చేసుకుంటూ అధికారుల దృష్టికి తీసుకుపోకుండా అధికారులకు కొంత మామూలు ఇచ్చి సెటిల్ చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కొంతమంది చైన్ మెన్ లకు,అధికారులకు లంచాలు ఇచ్చి ఇష్టారాజ్యంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమివ్వడంతోపాటు కొత్తగా వచ్చిన అధికారులకు చైన్ మెన్ లు తప్పుడు సమాచారం ఇస్తూ చర్యలు తీసుకోకుండా సెటిల్ చేసుకుంటున్నారని నోటీసులు ఇవ్వకుండా కాపాడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ రవికిరణ్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## డివైడర్ వద్ద చెట్ల మొక్కలను నాటిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**



గురువారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్ రెడ్డి నగర్ మెయిన్ రోడ్డు ట్రూ వాల్యూ డివైడర్ వద్ద చెట్ల మొక్కలను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి నాటడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సృష్టిలో స్వచ్ఛమైన గాలి,స్వచ్ఛమైన నీరు అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ ట్రూ వాల్యూ మేనేజర్ సంతోష్ తదితరులు ఉన్నారు.

## పేద రోగుల సహాయకులకు అన్నదానం



**ప్రజావినికిడి, (నాంపల్లి):**

అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 600 మందిపేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాత బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హాజరయ్యారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్,హైదరాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి వైదిక శాస్త్ర, కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు ముకీమ్ ఖురేషి,టీఎన్జీవో ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి.శివకుమార్, హైదరాబాద్ జిల్లా ఏపీఆర్ఓ మహ్మద్ వహీద్,మిత్రులు సయ్యద్ ముహమ్మద్ కామ్రాన్,ఉస్మాన్ అలీ ఉస్మాని,రామకృష్ణ రెడ్డి,మహ్మద్ ముస్తఫా షరీఫ్,మహ్మద్ హబీబ్ చావుష్ పాల్గొన్నారు. మీడియాతో డా.ముజీబ్ మాట్లాడుతూ, కీర్తిశేషులైన తమ తల్లిదండ్రుల పేరు మీద వివిధ కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా వ్యక్తం చేస్తూ తన కుటుంబ సభ్యులు,స్నేహితులు, తోటి ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు భగవంతునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రైమరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడిజాతి డిమాండ్స్ ను విస్మరిస్తే

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై యుద్ధమే -దాస్ రాం నాయక్

**ప్రజావినికిడి, (బషీర్‌బాగ్):**

లంబాడిజాతి డిమాండ్స్ ను విస్మరిస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై యుద్ధమేనని నంగార భేరి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రాం నాయక్ హెచ్చరించారు. లంబాడి హక్కుల పోరాట సమితి (నంగరా భేరి) రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రాం నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేందర్ పవార్,రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్,రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్,జె.బాలు నాయక్ లు మాట్లాడుతూ, ప్రభుత్వం లంబాడీలపై చిన్న చూపు చుస్తుందని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో కాంగ్రేస్ ప్రభుత్తం ఇచ్చిన హామీలను మరించిందని దుయ్యబట్టారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చూపాలని లేని పక్షంలో ఆగస్టు 24న హైదరాబాద్ వేదికగా చలో ఇందిరా పార్కువద్ద ధర్నాను చేపడుతున్నట్టు తెలిపారు. సమావేశంలో ముఖ్య



అతిథులుగా మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్సి రాములు నాయక్,నంగార భేరి వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ నాయకులు భూక్యా మిట్టు నాయక్,జాటోత్ కిషన్ నాయక్,కాట్రావత్ మోహన్ నాయక్,కొర్ర శంకర్ నాయక్, మంగులాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్,రాష్ట్ర నాయకులు పంతుల్య నాయక్,కృష్ణ నాయక్, డి.బాలు నాయక్, దశరథ్ నాయక్,రాజ్ కుమార్ నాయక్, ఘట్య నాయక్,శివ నాయక్,సురేష్ నాయక్,వీరేష్ నాయక్,హరి నాయక్,అరుణ్ నాయక్,తిరుపతి నాయక్,సూర్య నాయక్,రాంజీ నాయక్,రాహుల్, నర్సింహా,రాంజీ, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం మెడలు వంచైనా 42శాతం సాధిస్తాం

## స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆమోదించిన అభ్యర్థులకు మద్దతివ్వండి: మీనాక్షి

### బీసీ రిజర్వేషన్ల పోరాటానికి బీజేపీ, బీఆర్ఎస్ కలిసి రావాలి: శ్రీధర్‌బాబు పరిగిలో జనహిత పాదయాత్ర ప్రారంభం

**వికారాబాద్, జూలై 31ప్రజావినికిడి,**

పరిగి: కేంద్రం మెడలు వంచైనా బీసీలకు 42% రిజర్వేషన్లు సాధిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో పార్టీ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతామని స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 'కాంగ్రెస్ జనహిత పాదయాత్ర' కార్యక్రమానికి గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని రంగాపూర్‌లో ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగిలో నిర్వహించిన సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. "ప్రభుత్వంలో ఉన్నారు.. పాదయాత్ర ఎందుకు?" అని కొందరు అంటున్నారని.. ఉచిత బస్సు నుంచి రేషన్ కార్డుల వరకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని.. ప్రజలకు ఇంకా ఏం కావాలో తెలుసుకునేందుకు, వారి బాగోగులు తెలుసుకునేందుకు, వారికి వాస్తవాలు తెలియజేసి, మరింత చేరువయ్యేందుకు జనహిత పాదయాత్ర ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఎన్నో యాత్రలు, పాదయాత్రలు చేస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా భౌగోళికంగా, సామాజికంగా దేశంలోని వాస్తవ పరిస్థితులను రాహుల్ గాంధీ అర్థం చేసుకున్నారని చెప్పారు.



కేసీఆర్ రాష్ట్రంపై రూ.7.5 లక్షల కోట్ల అప్పులు రుద్దితే.. ఆ అప్పులకు తమ ప్రభుత్వం వడ్డీలు కడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. ఏడాదిన్నర కాలంలోనే రాష్ట్రానికి లక్షా 80 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఫలితంగా వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 65 వేల ఉద్యోగాలు ఇచ్చామని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో ఇస్తామని, రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇస్తామన్న హామీ త్వరలో సాకారం చేయనున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు ముగింపు పలికి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని తెలిపారు.

గత కేసీఆర్ ప్రభ్వుతంలో ఒక్క మహిళా మంత్రి లేరని, తమ పోరాట ఫలితంగానే బీసీ రిజర్వేషన్లు అంటూ ఆ పార్టీకి చెందిన ఓ మహిళానేత మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇక బీఆర్ఎస్ ఉండదన్నారు. దేశానికి దశ, దిశ రాహుల్‌గాంధీ అని.. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన నిస్వార్థంగా తపిస్తున్నారని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సోనియా గాంధీ మాట ఇచ్చినందుకే తెలంగాణ వచ్చిందని, ఖర్గే, రాహుల్‌గాంధీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని చెప్పారు. బీసీలను బీజేపీ మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆగస్టు 5, 6, 7వ తేదీల్లో ఢిల్లీకి తమతో కలిసి రావాలని రాష్ట్ర బీజేపీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. రెడ్డి అయి ఉండి కూడా బీసీల కోసం సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు.

## శంషాబాద్ లోభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సమావేశం..

ప్రజావినికిడి,(శంషాబాద్):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఒక హెూటల్లో జరిగిన కార్యవర్గ సమావేశానికి విచ్చేసినటువంటి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కొత్తగూడెం కూనంనేని సాంబశివరావు కు శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి సాధారంగా బోకే ఇచ్చి ఆహ్వానం పలికారు గిరి మాట్లాడుతూ,రెండవ తారీకు ఆగస్టు రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ 17వ మహాసభను విజయవంతం మొయినాబాద్ చేయాలని కోరారు. శంషాబాద్ మండలం నుండి అదేవిధంగా వివిధ మండలాల నుండి డెలిగేట్స్ 400 మంది దానికి హాజరవుతున్నారని మహాసభ సంబంధించిన మీటింగ్ కార్యవర్గం గురువారం రోజు జరిగిందని ఒక ప్రకటనలో తెలియజేశారు.



## శ్రీ చిన్మయి ఫ్యాషన్ స్టోర్ ప్రారంభోత్సవానికి రావాలని నూకల పద్మా రెడ్డి కి ఆహ్వానం..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**

టౌన్ కాలనీ లో శ్రీ చిన్మయి ఫ్యాషన్ స్టోర్ ఓపెనింగ్ ఆహ్వానించిన రెడ్డి ఉమెన్ అసోసియేషన్ మెంబర్ శ్రీమతి యశోదరా రెడ్డి స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ ని రెడ్డి ఉమెన్ అసోసియేషన్ ప్ ప్రజిడెంట్ నూకల పద్మా రెడ్డి..



